విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గురువారం 15, ఆగష్టు-2024 8 పేజీలు

ప్రజలకు మంచి చేయడమే మా లక్ష్యం - వేమిరెడ్డి దంపతులు

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు: నెల్లూరు ఎంపీ శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ,కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి దంపతుల లేగుంటపాడులోవివిధఅభివృద్ధికార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన వేమిరెడ్డి దంపతులకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. వేమిరెడ్డి దంపతులు విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వి.పి.ఆర్ అమృతధార వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం అత్యాధునిక హంగులతో నిర్మించిన లేగుంటపాడు గ్రామ సచివాలయాన్ని ప్రారంభించి, సిసి రోడ్డు, వాటర్ ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపనచేసి శిలా ఫలకాలు ఆవిష్కరించారు. గ్రామంలో 6 లక్షలతో సిసి రోడ్లు, 38 లక్షల నిధులతో ట్యాంకు నిర్మించనున్నారు. సర్పంచ్ జెట్టి రాజగోపాల రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలోనెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిమాట్లాడుతూ తాను అనుకోని పరిస్థితులలో ప్రత్యక్ష రాజకీయాలలోనికి వచ్చానని, తాను చేసే సేవా కార్యక్రమాలకు రాజకీయాలకు సంబంధం లేదన్నారు. ఎన్నికలయ్యాక తాము ప్రజలకు అందుబాటులో ఉండమని అవాకులు చెవాకులు ప్రచారంచేసిన ప్రత్యర్ధులకు తమ పనితీరుతోనే సమాధానం చెబుతామన్నారు. లేగుంటపాడుగ్రామానికిహైవేతో కనెక్టివిటి రోడ్డుకునిధులు సాధించిసాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. విపిఆర్ ఫౌండేషన్ద్వారాజిల్లావ్యాప్తంగా దాదాపు 150 వాటర్ ప్లాంట్లు పెట్టామన్నారు. ఒక్క కోవూరు నియోజకవర్గంలోనే ఇప్పటి వరకు 18 వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లేగుంటపాడు గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న స్థానిక సర్పంచ్ జెట్టి రాజ గోపాల్ రెడ్డి సేవలను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కొనియాడారు. ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా పని చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో కోవూరు నియోజకవర్గంలో కాలువల్లో పూడిక తీసేందుకు సొంత నిధులు వెచ్చించి విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రొక్లెయిన్ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజల అవసరార్ధం కొన్ని అత్యవసర పనులకు సొంత నిధులు వెచ్చించడానికి కూడా వెనకాడేదిలేదన్నారు.కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిమాట్లాడుతూలేగుంటపాడు గ్రామంలో వాటర్ ప్లాంట్ పెడతానన్న తన ఎన్నికల హామీని విపిఆర్ ఫౌండేషన్ ద్వారా అమలు చేసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి

2

వాటంబేటీ నాగేంద్రాను పార్టీ నుండి బహిష్కరించిన సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: వాటం బేటీ నాగేంద్రాను పార్టీ నుండి బహి ష్కరించిన సిపిఐ. సంతపేటలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమా వేశం సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య తెలిపారు. వాటంబేటీ నాగేంద్ర అనే వ్యక్తి సిపిఐ

(2)

విశాలాంధ్రకు 72వ వార్షికోత్సవ,
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

అక్షరాక్షరం అభ్యుదయం
అన్న ఆయుధంతో ప్రజా శ్రేయస్సు
కోసం అహర్నిషలు కృషి చేస్తున్న
విశాలాంధ్ర జాతీయ దిన పత్రికకు
72వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మరియు వలేటివారిపాలెం మండల
ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు

అంజయ్య మిల్క్ డెయిరీ పార్లర్
వాలేటివారిపాలెం, నెల్లూరు జిల్లా

విశాలాంధ్రకు 72వ వార్షికోత్సవ,
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో
ముందుకు సాగుతున్న విశాలాంధ్ర పత్రిక
దినదినాభివృద్ధి చెందాలని ఆశిస్తూ..
విశాలాంధ్ర యాజమాన్యానికి, సిబ్బందికి,
పాత్రికేయులకు, 72వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు.
ఓలేటివారిపాలెం మండల ప్రజలకు,
తోటి అధికారులకు, మిత్రులకు,
స్వాతంత్ర్యదినోత్సవ
శుభాకాంక్షలు



అనుమోలు లక్ష్మీనరసింహం
కందుకూరు నియోజకవర్గ వ్యవసాయ
సలహా మండలి సభ్యులు, ఓలేటివారిపాలెం మం॥,

షుగర్, థైరాయిడ్ సమస్యలకు వైద్యం

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : షుగరు, థైరాయిడ్, హార్మోన్ సమస్యలకు నిషిత ఎండోకే ఆసుపత్రిలో సరైన వైద్యం లభిస్తుందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరులోని టిడిపి ఆఫీస్ ఎదురుగా శ్రీహరి నగర్ ఒకటో వీధిలో డాక్టర్ నిషిత ఎండోకేర్ ఆసుపత్రిని బుధవారం రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిషితా రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రిలో అధిక బరువు, అధిక కొలెస్ట్రాల్, మహిళల్లో నెలవారి సమస్యలు, ఎముకల బలహీనత , అడ్రినల్ గ్రంధి సమస్యలకు వైద్యం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్రకు 72వ వార్షికోత్సవ,
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ముందుకు సాగుతున్న
విశాలాంధ్ర పత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఆశిస్తూ..
విశాలాంధ్ర యాజమాన్యానికి, సిబ్బందికి, పాత్రికేయులకు,
72వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
మరియు అనంతసాగరం మండల ప్రజలకు,
తోటి అధికారులకు, మిత్రులకు,
స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

ఎం.వి.జానకిరామ్
ఎం.ఈ.ఓ-1, అనంతసాగరం, నెల్లూరుజిల్లా

కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి
ఎం.ఈ.ఓ-2, అనంతసాగరం, నెల్లూరుజిల్లా

స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
har ghar tiranga

శాంతినికేతన్ ఇ.మి. స్కూల్
అనంతసాగరం,
ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరుజిల్లా

SANTHINIKETHAN SCHOOL
WORK IS WORSHIP
APPUSMA

అనంతసాగరం మండల ప్రజలకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు

చల్లా లోకనాథరెడ్డి
మంచాలపల్లి గ్రామం,
అనంతసారగ మం॥, నెల్లూరుజిల్లా

వందేమాతరం భారత్ మాతాకీ జై

విశాలాంధ్ర-మనుబోలు : భారతదేశ ముద్దు బిడ్డలందరికి ముందుగా 78 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరిలో జాతీయ భావం, దేశభక్తి పెంపొందేలా జాతీయ జెండాతో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసే కార్యక్రమం రూపకల్పన చేయడంలోబాగంగాబుధవారం కాగితలపూరులో బిజెపి జిల్లా నేత బోలా శీను ఇంటీ మీద నేతస్వాతంత్ర భారతదేశ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశంలో జాతీయ జెండాను ఎగురవేసి మన జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెబుతాం... పుట్టిన చంటి శిశువు మొదలుకొని పండు ముసలి తాత అవ్వ వరకు త్రివర్ణ పథకాన్ని చేత బూని ముద్దాడుదాంమన్నారు.

ప్రజలకు మంచి చేయడమే మా లక్ష్యం - వేమిరెడ్డి దంపతులు

(మొదటి పేజీ తరువాయి)

ధన్యవాదాలు తెలిపారు.ప్రతి గ్రామంలో లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజ గోపాల రెడ్డి లాంటి ప్రజా ప్రతినిధులు ఉంటే గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం సాధిం చవచ్చ న్నారు. గ్రామాలలో నాయకులు పార్టీలకతీతంగా పనిచేస్తేనే గ్రామాభివృద్ధిసాధ్యమవుతుందన్నారు.రానున్న వర్షాకాలంలో కాలువలపూడికతో లోతట్టు ప్రాంతాలకు ముంపు వాటిల్లకుండా ఉండేందుకై క్లీన్ కోవూరుపేరిట పూడికతీత తొలగింపు కార్యక్రమం చేపట్టానన్నారు. ప్రజలు, స్థానికప్రజా ప్రతినిధుల సహకారంతో తన ఎన్నికల నినాదమైన అవినీతిరహిత, వివాదరహితకోవూరు సాధిస్తానన్నారు. ఎన్నికల సందర్భంగా తనదృష్టికివచ్చినవాటర్నాంట్ల హామీలను సాధ్యమైనంత త్వరలో కార్యరూపం దాల్చేలా చూస్తా నన్నారు. నిరంతరం ప్రజల్లోఉంటూప్రజా సమస్యలు తెలుసుకొని ప్రజాసేవలో తరించాల న్నదే తన ఆశయమన్నారు.అనంతరం లేగుం టపాడు హైస్కూలులో వేమిరెడ్డి దంపతులు విద్యార్థులకు విద్యా కిట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజ గోపాల్ రెడ్డి, వేగూరు సర్పంచ్ అమరావతి, కోవూరు ఎంపిపి తుమ్మలపెంట పార్వతి, టిడిపి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, కోవూరు,విడవలూరు, ఇందుకూరుపేట టిడిపి మండల అధ్యక్షులు మల్లారెడ్డి, చెముకుల శ్రీనివాసులు, వీరేంద్ర నాయుడు, టిడిపి నాయకులు పాశం శ్రీహరి రెడ్డి, నల్లపురెడ్డిసురేష్ రెడ్డి,రామిరెడ్డి భానురెడ్డి,బెజవావంశీ కృష్ణా రెడ్డి,ఆవులవాసు,అడపాలశ్రీధర్ రెడ్డి,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వాటంబేటీ నాగేంద్రాను పార్టీ నుండి బహిష్కరించిన సిపిఐ

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా సమితిసభ్యుడుగాకొనసాగుతూఆర్థికఅరాచకాలుచేస్తున్నాడు,డిగ్రీ సర్టిఫికెట్లు ఇప్పిస్తానని డబ్బు తీసుకోవడం, ఎవరైనా సమస్య అని వస్తే వాళ్ల దగ్గర డబ్బులుడిమాండ్ చేసి తీసుకోవడం, ఎక్కడైనా ఇళ్ల నిర్మాణాలు జరుగుతుంటే వారి వద్దకు వెళ్లి మీ నిర్మాణానికి పర్మిషన్ ఉందా అని చెప్పి బెదిరించడం వాళ్ళ దగ్గర డబ్బులు వసూలు చేయడం ఇలా ఎన్నో అరాచకాలు చేయడం పట్ల పార్టీ దృష్టికి రావడంతో పార్టీ దీన్ని సీరియస్ గా తీసుకొని నాగేంద్ర ను పార్టీ నుండి బహిష్కరించడం జరిగింది. అదేవిధంగాలీలామోహన్ అనే వ్యక్తి నరసింహులు అనేవ్యక్తి మాపార్టీకి సంబంధించిన వారు కాదు ఎక్కడైనా విల్లు సిపిఐఅని చెప్తే వెంటనే మాకు తెలియ జేయాలని కోరారు. అదేవిధంగా ఈనెల 20వ తేదీ నెల్లూరులో సిపిఐ జిల్లా జనులబడి సమా వేశం జరుగుతుందనిఈసమావేశానికి సభ్యులు కార్యకర్తలు దామాంకయ్య కోరారు. విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నంది పోగు రమణయ్య, సురేష్, నందయ్య, మధు, సయ్యద్ సిరాజ్, షానవాజ్, మున్వర్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ కాలవను కాపాడండి నిరాధార మైన ఆరోపణలు చేయడం తగదు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు పొగతోట లోని మేధా హాస్పిటల్ ఎదురుగా ఇరిగేషన్ కాలువ మీద అక్రమ కట్టడం కడుతున్నారని అధికారులకు ఫిర్యాదు చేసినగ్రేట్ లీలామోహన్, నాగేంద్రలపై నిరాధారణమైన ఆరోపణలు చేయడం తగదని వారు పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్లో ఏర్పాటుచేసినవిలేకరులసమావేశంలో వారుమాట్లాడుతూ పొగతోటలోనిఇరిగేషన్ కాలువపైకాలువపై అక్రమంగా నిర్మిస్తున్న అక్రమంగా నిర్మిస్తున భవన యజమాని ప్రెస్ మీట్ పెట్టి అనవసరమైన, నిరాధారమైన ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. తమ మీదతన పార్టీ మీద ఇటువంటి నిరాధార ఆరోపణలు చేయడం మంచిపద్ధతి కాదు అని తెలిపారు. 30 అడుగుల కాలవను ఆక్రమించుకోవడమే కాకుండాఅక్రమంగారిజిస్ట్రేషన్ కూడా చేయించుకుని రెండు అంతస్తులుగృహాన్నికడుతున్నాడని దీనివలన సమీపంలో ఉన్న గాంధీ బొమ్మ,యడ్ల వారి వీధి,తిప్పరాజు వారి వీధి, కలెక్టర్ కార్యాలయం వద్ద వర్షం వచ్చినప్పుడు మూడుఅడుగుల నీరు నిలబడుతుందని ప్రజాప్రయోజనం కోసం ఈ కార్యక్రమం చేస్తున్నప్పటికీ అవరోధాలు కల్పిస్తున్నారని లక్ష రూపాయలు నగదు డిమాండ్ చేసినట్టుగా నిందలు వేస్తున్నారనివారివద్దఆధారాలు ఉంటే నిరూపించుకోవాలని సవాలువిసిరారు.ఈసమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

బి.ఆర్ అంబేద్కర్ విద్యాజ్యోతి స్కాలర్షిప్‌ల పంపిణీ

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు: విద్యార్థులందరూచదువును ఎక్కడా ఆపకుండాకొనసాగించినపుడే, జీవితంలోఎలాంటి లక్ష్యంచేరు కోవాలనేఆలోచనలు కలుగుతాయని జిల్లా కలెక్టర్ ఆనంద్ విద్యా ర్థులకు ఉద్బోధించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా5 నుండి10వ తరగతివరకు ప్రతిభ కనబరిచిన ఎస్సీ,ఎస్టీబాలికలకు స్కాలర్ షిప్ అందించడానికి కెనరాబ్యాంక్ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యాజ్యోతి స్కాలర్షిప్ స్కీమ్ పేరుతో స్కాలర్షిప్ ల పంపిణీ కార్యక్రమంలోకలెక్టర్,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ స్కాలర్షిప్పుసద్వినియోగం చేసుకొని కష్టపడి చదవాలని సూచించారు. పాఠశాలల్లో బడి మానేసిన డ్రాపౌట్స్ సంఖ్యను తగ్గించడం, ఎస్సీఎస్టీ విద్యార్థులఆర్థికస్థితిగతులనుమెరుగుపరచడం కోసంఈ కార్యక్రమ ప్రధానఉద్దేశం అని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులందరూ చదువును కొనసాగిస్తూనే, తాముజీవితంలో ఎలాస్థిరపడాలో లక్ష్యంనిర్దేశించు కోవాలని పిలుపునిచ్చారు. తొలుత లీడ్ డిస్టిక్ బ్యాంకుమేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిల్టీ కార్యక్రమం కింద 2013 నుండి కెనరా బ్యాంక్ ఈ స్కాలర్షిప్ ల పంపిణీ చేస్తుందనిచెప్పారు. స్కూల్డాప్అవుట్‌లను తగ్గించడం బలహీన వర్గాలవిద్యార్థులు విద్యను అభ్యసించడానికి ఈ స్కాలర్షిప్లుఉపయోగపడతాయని చెప్పారు.గ్రామీణ,సెమీ అర్బన్, అర్బన్ ప్రాంతాలను కవర్ చేసే 52 పాఠశాలల నుండి 312 ప్రతిభావంతులైన బాలికల విద్యార్థులను ఈ స్కాలర్షిప్ లకు ఎంపిక చేసినట్లు ఆయన చెప్పారు. నెల్లూరు జిల్లాలో మొత్తం రూ. 12.48 లక్షల స్కాలర్షిప్స్ ఒక్కో పాఠశాలకు రూ. 22000 అందించనున్నట్లు చెప్పారు. ఈ సంవత్సరం భారతదేశం అంతటా 7763 పాఠశా లలను కవర్ చేస్తూ 44742 మంది విద్యార్థులకు 18.00 కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లు చెప్పారు. ఇప్పటి వరకు ప్రయో జనం పొందిన విద్యార్థుల సంఖ్య 139742 మరియు పంపిణీ చేయ బడిన మొత్తం రూ. 64.00 కోట్లు అని కెనరాబ్యాంక్ రీజినల్ మేనేజర్ నాగరాజుతెలియజేశారు.భారత ప్రభుత్వ డిజిటల్ చెల్లింపుచొరవను ప్రోత్సహించడానికి ఈ స్కాలర్షిప్మొత్తాన్ని విద్యార్థుల ఖాతాలకు డైరెక్ట్ బెనిఫిట్ బదిలీ ద్వారా అమలు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం డీబీటీ ద్వారా స్కాలర్షిప్ బదిలీ కోసం రూ.12.48 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అందజేశారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ టి ఎస్ ప్రదీప్కుమార్,డిఇఓరామారావు, పిఓ సర్వశిక్ష అభియాన్ ఉషారాణి పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణం, కోవూరురోడ్డులో గల అగపే చర్చ్ నుంచి - ఉప్పుచెరువురోడ్డులోని శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి దేవాలయం వరకు ?.26.10 లక్షలతో నిర్మించబోయే డ్రైనేజీ కాలువ నిర్మాణానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై, శ్రీ రాజరాజేశ్వరి గుడి దగ్గర శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ కేవీ. కృష్ణారెడ్డి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామామల్లేశ్వరరావు, చదలవాడ కొండయ్య షేక్ రఫీ ఉన్నం వీరాస్వామి గడ్డం మాలకొండయ్య బెజవాడ ప్రసాద్, చిలకపాటి మధు వడ్డెల రవిచంద్ర చుండూరు శీను మధు యర్రా ముసలయ్య వేముల ప్రసాదు చవిడి బోయిన వెంకటకృష్ణ ముచ్చు వేణు బల్లిపల్లి రమేష్ పులి నాగరాజు కంసాని మయూరి భవనాసి వెంకటేశ్వర్లు తెలుగుదేశం, బిజెపి,జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ముగిసిన సర్పంచ్, కార్యదర్శుల శిక్షణలు తరగతులు

పంచాయతీ రాజ్ ఏ ఈ శ్రీనివాసరాజు

విశాలాంధ్ర -ఉదయగిరి : గత మూడు రోజులుగా జరుగుతున్న సర్పంచ్ ల కార్యదర్శుల శిక్షణ తరగతులు ముగిశాయి. బుధవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణంలోని స్త్రీ శక్తి భవనంలో మండలంలోని సర్పంచులకు కార్యదర్శిలకు శిక్షణ ఇచ్చారు ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ ఏ ఈ శ్రీనివాసరాజు మండలంలోని 17 పంచాయతీల్లో శానిటేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, జీపీడీపీ, వీధి దీపాల నిర్వహణ అంశాలపై మూడు రోజులపాటు కార్యదర్శులు, సర్పంచ్ లకు శిక్షణ ఇచ్చామన్నారు. అనంతరం పంచాయతీల వీధి దీపాల నిర్వహణ, బడ్జెట్ల అభివృద్ధి ప్రణాళికలు పలు అంశాలపై సర్పంచులకు శిక్షణ ఇచ్చామాన్నారు. అలాగే శిక్షణలో నేర్చుకున్న అంశాలపై సర్పంచ్ లకు కార్యదర్శులకు క్విజ్ పోటీలు నిర్వహించి శిక్షణ పొందిన వారికి శిక్షణ ధ్రువీకరణ పత్రాలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కార్యదర్శులు పాల్గొన్నారు.

మాల మహానాడు ఏపిపి నూతన లోగో ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ నందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, పెరియార్, పూలె ఆలోచన విధానంతో ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు ఏపిపి నూతన లోగోను మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి కానాల రంగన్న (కారేం శివాజీ వర్గం)ఆవిష్కరణ చేశారు. అనంతరం మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు సుద్దపల్లి మురలీ ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల మా బ్రతుకులు మారాయని, ఆర్థిక ఉద్యోగ రాజకీయాల్లో సమానంగా రాణించగలుగుతున్నామన్నారు. పూర్వం మా పెద్దలు మూతికి ముంతా ముడ్డికి తాటాకు కట్టు కొని తిరిగే పరిస్థితి ఏర్పడేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈనాటి రాజకీయ పాలకులు వాళ్ల స్వార్థ రాజకీయాల కోసం ఎస్సీలో ఉన్న అన్నదమ్ములను విడగొట్టు పాలించు లాగా చేస్తున్నారని ఆయన తెలిపారు. అని రంగాల్లో రాణించి రాజకీయంగా ఎదుగుతారనే భయం తో, ఈరోజు ఎస్సీలో ఉన్న అన్నదమ్ముల్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పాలకులు విడగొట్టాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. అలా జరగకుండా రాష్ట్రవ్యాప్తంగా, ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు ఏపిపి ఆధ్వర్యంలో మరో ఉద్యమానికి తెరలేపి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు వ్యవస్థాపకులు డాక్టర్ జి. అగస్టిన్ రాజు రాష్ట్ర గౌరవ అధ్యక్షలు ఎస్. అరుణ్, ఎన్. అగస్టిన్ రాజు యు.సురేష్, ఎం. నారాయణ బల్లారాం జాన్, కుమార్, ఎస్.అబ్రాహాము ఉమేష్, ఓబులేసు, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు కానాల సామెల్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యురాలిపై అత్యాచారానికి జూనియర్ డాక్టర్స్ నిరసన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పశ్చిమ బెంగాల్‌లో వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్యపై సమగ్ర విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని జూనియర్ వైద్యులు నినదించారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా సంఘటనను నిరసిస్తూ కడపలోని రిమ్స్‌కు చెందిన జూనియర్ వైద్యులు నగరంలో ప్రదర్శన నిర్వహించి కోటిరెడ్డిసర్కిల్‌లో మానవహారం నిర్మించి తమ నిరసన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని, సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్టు అమలు చేయాలని, కోల్‌కతా సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ డాక్టర్ల సంఘం ప్రతినిధులు ఖదీర్,నిఖిల్‌తోపాటు పలువురు జూనియర్ డాక్టర్లు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రులు నారా లోకేష్, కొల్లు రవీంద్రలను కలిసిన ప్రవీణ్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసం నందు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌ను డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి కలిశారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రొద్దుటూరులో పార్టీ కోసం పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులలో స్థానం కల్పించాలని, కార్యకర్తలపై నమోదైన అక్రమ కేసుల నుంచి విముక్తి కలిగించాలని, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు అవినీతి, అరాచక పాలనపై విచారణ చేయాలని వంటి విషయాలపై లేఖ ఇచ్చారు. అనంతరం ప్రొద్దుటూరులో ప్రస్తుత పరిస్థితులపై కలిసి చర్చించారు. అదే విధంగా అమరావతిలోని ఆంధ్రప్రదేష్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్రను ప్రవీణ్‌కుమార్ రెడ్డి కలిశారు.

వెల్లాలలో స్వామి ఆలయం పున: నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాజుపాళెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వెల్లాల సంజీవరాయ స్వామి దేవస్థానంలో స్వామి వారి ఆలయం పున: నిర్మాణానికి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సంధర్భంగా ఆలయ నిర్మాణం గురించి ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. మ్యాప్‌ను చూసి నిర్మాణంను త్వరగా పూర్తిగా చేయాలని అధికారులకు ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాన్ని నిర్మాణం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, టీడీపీనాయకులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమాన్ని సందర్శించిన ఎమ్మెల్యే: వెల్లాల గ్రామంలోని వృద్ధాశ్రమాన్ని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సందర్శించారు. అనంతరం కాసేపు అక్కడి వారితో ముచ్చటించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట రాజుపాళెం మాజీ జడ్పీటీసీ తోట మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి..కమిషనర్ వై.ఓ.నందన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రతి ఒక్కరూ వారు నివసించే ప్రాంతాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంట్లోని చెత్తను కాలువలలో రోడ్ల పైన వేయకూడదని కమిషనర్ వై.ఓ. నందన్ అన్నారు బుధవారం మార్నింగ్ విసిట్ లో భాగంగా స్ట్రామ్ వాటర్ డ్రైన్, అక్కాయపల్లి పార్క్, టాయిలెట్స్, గాంధీ పార్క్, ఎర్ర ముక్కపల్లి జంక్షన్, గాంధీ ప్లాజా, భగత్ సింగ్ పార్క్ ఈట్ స్ట్రీట్‌లను సందర్శించారు. కోటిరెడ్డి సర్కిల్ నుండి బుగ్గవంక వరకు ఏర్పాటు చేసినటువంటి స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులను పరిశీలించి డ్రైన్ ఇరువైపులా మట్టిని ఫిల్ చేయించే విధంగా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. ప్రతి టీ షాప్ వద్ద టీ కప్పులు , ఇతర గార్బేజ్ లేకుండా డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసుకునే విధంగా సంబంధిత షాపులకు నోటీసులు ఇవ్వవలసిందిగా సానిటేషన్ విభాగ అధికారులను ఆదేశించారు. అన్ని పబ్లిక్ టాయిలెట్స్ నందు ఫోమ్ బోర్డు ఏర్పాటు చేసి కాల్ సెంటర్ యొక్క నంబర్ అందులో నమోదు చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. గాంధీ పార్క్ సందర్శించిన కమిషనర్ పార్కు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా గార్బేజ్ లేకుండా శుభ్రం చేయించాలని అదేవిధంగా ట్రాన్స్ఫార్మర్స్ వద్ద పిచ్చి మొక్కలను తొలగించునపుడు ఎనర్జీ అసిస్టెంట్ వారి పర్యవేక్షణలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ చేయాలని సూచనలను ఇచ్చారు. నేడు కడప నగరం నందు పర్యటించిన గౌరవ కమిషనర్ గారు రోడ్డు ఇరువైపులా,కాలువల పైన అధిక మొత్తంలో పిచ్చి మొక్కలు ఉండటం గమనించి వారం రోజులలో అన్ని డివిజన్స్ నందు మెయిన్ రోడ్స్, ఇంటర్నల్ రోడ్స్ డ్రైన్స్ పై ఎటువంటి మొక్కలు లేకుండా గ్యాంగ్ వర్క్ ఏర్పాటు చేసుకుని తొలగించు విధముగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు వారి ఇంటిలోని చెత్తను కాలువలు, రోడ్లపై వేయకుండా క్లాప్ ఆటో కి ఇచ్చే విధంగా వారికి అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి ఈ. వేణుగోపాల్ ఇంజనీరింగ్ అధికారులు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ లీల జ్యువెలర్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: యర్రగుంట్ల రోడ్డులోని సాయి గోల్డ్ ప్లాజాలోని శ్రీ లీల జ్యువెలర్స్‌ను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. బుధవారం శ్రీ లీల జ్యువెలర్స్‌ను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ శ్రీ లీల జ్యువెలర్స్‌లో లగ్జరి సిల్వర్ జ్యువెలర్స్‌ను ప్రజలకు అందబాటులోకి తేవడం ఎంతో హర్శణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు సీఎం సురేష్ నాయుడు, వీఎస్ ముక్తియార్, సినీహబ్ అధినేత రాజేశ్వర్ రెడ్డిలతో పాటు పట్టణంలోని ప్రముఖులు శ్రీ లీల జ్యువెలర్స్ యాజమాన్యం పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక వికాసానికి నిలయాలు దేవాలయాలు

విశాలాంధ్ర-గాలివీడు: ఆధ్యాత్మిక వికాసానికి నిలయాలు దేవాలయాలని రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డా.లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గోపన పల్లె గ్రామం లక్కెంవారి పల్లెలో సీతారాముల విగ్రహప్రతిష్ఠ మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణంతో మనిషి ఆధ్యాత్మిక ఉన్నతికి దోహదం చేస్తాయని తద్వారా ప్రజలు సంస్కృతి, సాంప్రదాయాలతో ఐక్యమత్యం చాటుతూ మెరుగైన సమాజం కోసం కృషి చేస్తారన్నారు. అందుకే పెద్దలు ప్రతీ ఊర్లో గుడి,బడికి అధిక ప్రాధ్యాన్యతను ఇచ్చారన్నారు. ఈకార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత..

విశాలాంధ్ర - వల్లూరు : మండలంలోని గోటూరు సమీపంలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రేషన్ బియ్యం పట్టుకున్నట్లు వల్లూరు ఎస్ఐ సంజీవరెడ్డి తెలిపారు. బుధవారం పక్క సమాచారంతో వాహనాలు పరిశీలిస్తుండగా ఒక ఆటోలో 29 మూటలు, 1450 కేజీల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా వారిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేశామన్నారు. ఎవరైనా మండలంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ హెచ్చరించారు.

విద్యార్థులు "హర్ ఘర్ తిరంగ"ర్యాలీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: భాష్యం విద్యాసంస్థలు ప్రొద్దుటూరు ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగ" కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు భాష్యం విధ్యార్థినీ, విధ్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరంగా జెండా ఇంటింటికి పంచారు. ఈ కార్యక్రమంలో భాగంగా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు భాష్యం విద్యాసంస్థల తరపున ప్రిన్సిపల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విధ్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి జెండాను అందించారు.

విద్యార్థి గురుకులాన్ని సందర్శించిన సీఐ వెంకటరమణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక త్రీ టౌన్ సీఐ వెంకట రమణ ఆయన భార్య రేణుకా దేవి, కుమారుడు కుందన్ కార్తికేయన్‌తో కలిసి బుడ్డాయపల్లెలోని విధ్యార్థి గురుకులంను సందర్శించి చిన్నారులతో సరదాగా గడిపారు. పిల్లల దినచర్య గురించి అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ వ్యవస్థాపక చైర్మెన్ విజయభాస్కర్ రెడ్డితో ప్రత్యేకంగా పిల్లల భవిష్యత్ ప్రణాళికల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే తాను ఈ గురుకులంలో గడిపిన ఈ సమయం జీవితంలో గుర్తుండిపోతుందని, పిల్లల విధ్యాభివృద్ధి కోసం తనవంతుగా రూ.20వేలు అందించారు. ఈ సంధర్భంగా విధ్యార్థులు, సీఐకు ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యేకు చిత్రపటం బహుకరణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సాయిగోల్డ్ ప్లాజాలో శ్రీ లీలా జ్యువెలర్స్‌ను ప్రారంభించడానికి విచ్చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి అంజుమన్ అహలె ఇస్లాం కమిటీ అధ్యక్షులు బొల్లవరం బాషా వరదరాజులరెడ్డికి చిత్రపటాన్ని బహుకరించారు.

ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మధ్యాహ్నం భోజనాలను పరిశీలిం చిన విద్యా కమిటి చెర్మన్

విశాలాంధ్ర -రాపూరు: రాపూరు పట్ట ణంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో బుధవారం మధ్యా హ్నం భోజన కార్య క్రమాన్ని విద్యా కమిటీ చెర్మన్ చింత గుంట సుప్రజ మరియు మం డల టిడిపి ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు చింత గుంట రాజా పరిశీలించారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ముందు నీరు నిల్వ వుండడంతో నీరు నిల్వకుండా డ్రైనే జ్ కాలువ పనులను దగ్గరుండి ప్ర భుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చెర్మన్ చింత గుంట సుప్రజా,టిడిపి మండల ఎస్ సి సెల్ ఉపాధ్యక్షుడు చింత గుంట రాజాలు దగ్గరుండి బాధ్యతగా పనులు నిర్వ ర్తించారు.

రెవెన్యూ సదస్సులు వాయిదా

విశాలాంధ్ర-అనంతసాగరం : ఆగస్టు 16వ తేదీ నుంచి ప్రారంభం కావాల్సిన రెవెన్యూ సదస్సులు రాష్ట్ర ప్రభుత్వం వాయిదా వేసినట్లు అనంతసాగరం మండలం తహసిల్దార్ కే వీర వసంతరావు బుధవారం తెలిపారు. రెవెన్యూ సదస్సులు తేదీలను త్వరలో తెలియజేస్తామని ఆయన తెలిపారు.

హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లోభాగంగా కందుకూరు కోవూరు రోడ్డు లోని విజ్ఞాన్ విహార్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో విద్యార్థులు జాతీయ జెండాలతో దేశభక్తి ని కొనియాడు నినాదలతో స్థానిక ఓ. వి. రోడ్డు పామూరు రోడ్డు నుండి ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో బాజపా నియోజకవర్గసమన్వయకర్త గట్టమ నేని హరిబాబు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జొన్నాదుల రాఘవయ్య జిల్లా యస్. టి. మోర్చా ఉపాధ్యక్షులు జగన్నాధం వైకుంతం సీనియర్ నాయకులు మువ్వల భూషయ్య విజ్ఞాన్ విహార్ పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటూరిని కలిసిన రాష్ట్ర కాపు బలిజ జేపసి మహిళ అధ్యక్షురాలు కామాక్షి నాయుడు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు నియో జకవర్గ రాష్ట్ర కాపు బలిజ జేఏసీ మహిళా అధ్యక్షురా లుగా కామాక్షి నాయుడుని రాష్ట్ర కాపు బలిజ జేఏసీ చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు నియమించిన సం దర్భంగా కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వ రావును మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా నియోజవర్గంలో కాపులు సమస్య గురించి చర్చించడం జరిగింది అందుకుగాను సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కామాక్షి నాయుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సర్వేపల్లిలో ఒక్కొక్కటిగా వెలుగులోకి గోవర్ధన్ రెడ్డి నిర్వాకాలు : ఎమ్మెల్యే సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఒక్క షట్టర్లు మార్చిడి పేరుతోనే 8 కోట్ల దోపిడీ ఒక్క రూపాయి జీఎస్టీ కట్టకుండానే షట్టర్ల కోసం 300 టన్నుల ఇనుము కొనుగోలు చేశారంట.ఇనుము కొనిందీ లేదుషట్టర్లు బిగించిందీ లేదు. రైతులు సొంతంగాచేసుకున్నపనులనుకూడాతాముచేసినట్లు బిల్లులు వెంకటాచలం మండలంలో కాకాణి అవినీతి బాగోతాన్ని ఆధారాలతో సహా మీడియా ముందు పెట్టిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి. బుధవారం వెంకటాచలం మండలంలో పర్యటించిన సోమిరెడ్డి విలేకరులతోమాట్లాడుతూఇప్పటికే ఈ అక్రమాలపై సీఎం చంద్రబాబునాయుడికి ఫిర్యాదు చేసివిజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు వెల్లడించారు ఇడిమేపల్లి, ఈదగాలి పరిధిలో ఇరిగేషన్కాలువలు, చెరువులను పరిశీలించిన శాసనసభ్యులు సోమిరెడ్డిచంద్రమోహన్ రెడ్డి పనులుచేసినట్టు బిల్లులుచేసుకున్నజాబితానుసోమిరెడ్డి చదువుతుంటే వినివిస్తుపోయిన రైతులు. దోపిడీఇలాకూడాచేస్తారాఅని ఆశ్చర్చపోయిన అన్నదాతలు. రాజకీయాలకు అతీతంగా అందరినీపిలుస్తాం..కాకాణి చేసినట్లు చెబుతున్న పనులను చూపిం చాలని సవాల్విసిరారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఇరిగేషన్శాఖఅవినీతికిఅడ్డాగా మార్చినిర్వీర్యం చేశారు.సర్వేపల్లి నియోజకవర్గంలోచేయని పనులనుచేసినట్టు చూపివందల కోట్లు స్వాహాచేయడంతో రైతులుతీవ్రంగా నష్టపోయారు. జం గాలపల్లి వద్ద చింతగుంట ట్యాంకుసప్లయిచానల్పనులను రైతులుచందాలు వేసుకుని 3.50 లక్షలతో చేసుకున్నారు అదే పనిని రూ.4.80 లక్షలతో లోటస్ కన్ స్ట్రక్షన్ కంపెనీ చేసినట్టుడబ్బులుడ్రాచేసుకున్నారు. ఇడిమేపల్లిచెరువులోని చేపలద్వారావచ్చినఆదాయంతో రైతులేకట్టమీదతుమ్మచెట్లు కొట్టించుకున్నారు కానీ చెరువు కట్ట మీద24 లక్షలతోరోడ్డు వేయించినట్టుబిల్లులు పెట్టు కున్నారు.మొన్న డిసెంబరులో తట్టడుమట్టిఎత్తకుండానే 18.70కోట్లకు బిల్లులుపెట్టించుకున్నారు. కాలువల్లో నిండా నీళ్లుపారే సమయంలోపనులు చేసినట్టుచూపడందోపిడీకి పరాకాష్ట9.78 లక్షలతో దోసాని గుంటదొరువు పనులుచేసినట్టు చూపారు. ఇప్పుడు చూస్తే ఆ కర్రతమ్మఎన్ని ఏళ్లనుంచి ఉన్నాయోస్పష్టంగాకనిపిస్తోంది ఈదగాలిలో కాలువకు షట్టర్లు బిగించకుండానే బిగించినట్టు బిల్లులుచేసేసుకున్నారు ఇలా చెప్పుకుంటే పోతే వందలాది పనులుచేయకుండానేచేసినట్టు బిల్లులు200కోట్లకుపైగాకుంభకోణం ఒకే పనిని ఎఫ్.డీ.ఆర్, జనరల్ఫండ్.ఎన్ఆర్ఈజీఎస్, ఓ అండ్ ఎం చేసినట్టు చూపి బిల్లులు చేసుకోవడం ఇప్పుడే చూస్తున్నాం కాలువలు, చెరువులకు కొత్తషట్టర్లు బిగించకుండానే శ్రీధంా్ఇంజనీరింగ్కంపెనీ పేరుతో 8 కోట్లుదోచుకున్నకాకాణి కొత్త షట్టర్ల కోసం ఒక్కకిలో ఇనుముకొనుగోలుచేయకుండానే 300టన్నులు కొన్నట్లుచూపారు. ఒక్కరూపాయి జీఎస్టీకట్టలేదు. నిబంధనల ప్రకారం కొత్త షట్టర్లుబిగిస్తే వచ్చేపాత ఇనుము వేలం వేయలేదు.7ఆఫ్ అకౌంట్లోనూఎలాంటి వివరాలు లేవు. కానీ మొత్తంగా దోపిడీ మాత్రం జరిగిపోయిందిఆశ అనేది ఉంటుంది కానీ.అసలు పనులే చేయకుండా బిల్లులు చేసుకోవడంచరిత్రలో ఇప్పుడే చూస్తున్నాం అన్నదాతలకు ద్రోహంచేసినవారుమూల్యం చెల్లించు కోకతప్పదు అని ఎమ్మెల్యే సోమిరెడ్డి అన్నారు.

జీతెలుగుసరిగమప సీజన్16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ ఆడిషన్స్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సరిగమపనిర్వహించిన15 సీజన్లలోఎంతోమంది గాయనీగాయకులుప్రేక్షకులకుపరిచయంచేసింది జీ తెలుగు. విజయవంతంగా15 సీజన్లు పూర్తి చూసుకున్న జీ తెలుగు 'సరిగమప సీజన్ 16- ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్'ను ప్రారంభించడానికి సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా ఆడిషన్స్ నిర్వహిస్తోంది. ప్రతిభావంతులైన గాయనీ గాయకులు ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకునే అవకాశం అందిస్తోంది. ప్రతిభను ప్రోత్సహిస్తూ మట్టిలోని మాణిక్యాలనువెలికితీసేందుకు ఈ శని,ఆది, సోమవారాల్లో నెల్లూరు,తిరుపతి,కర్నూల్లో ఆడిషన్స్ నిర్వహిస్తోంది. 15-30 సంవత్సరాల వయస్సు గల గాయనీ గాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను నిరూపించుకోవచ్చు.సరిగమప సీజన్ 16 ఆడిషన్స్ ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4 గంటలవరకుజరుగుతాయి. నెల్లూరులో ఆగస్ట్ 17న హెూటల్ యశ్పార్క్,శోధన్నగర్,ఆర్టీసీబస్టాండ్ పక్కనఆగస్టు18న తిరుపతిలోనిరేస్ఇన్స్టిట్యూట్, కల్యాణ్ జ్యుయెలరీ వెనుక, బాలాజీ కాలనీ, ఆగస్టు 19న కర్నూల్లోని సెయింట్ జోసెఫ్స్ డిగ్రీ కాలేజీ,సుంకేశుల రోడ్ నందుఆడిషన్లు రగనున్నాయి. వివరాల కోసం 9154670067 నెంబర్పై సంప్రదించవచ్చు. ఆసక్తి గలవారు జీ తెలుగు అందిస్తున్న ఈ గోల్డెన్ ఛాన్స్ మిస్ కావద్దు!అంతేకాదు ఔత్సాహికులు ఆగస్ట్ 30 వరకు డిజిటల్ ఆడిషన్స్ ద్వారా కూడా ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవచ్చు. పాట పాడిన తమ వీడియోలను 9154670067 నెంబర్ కు వాట్సాప్ లేదా %ztsaregamapa@zee.com% ఇమెయిల్ ద్వారా పంపవచ్చు. జీ తెలుగు 'సరిగమప సీజన్ 16 - ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్' టైటిల్ కోసం మీరూ పోటీలో పాల్గొనండి!

పచ్చి రొట్ట ఎరువుల కింద నవధాన్యాలు

విశాలాంధ్ర-ముత్తుకూరు : పచ్చి రొట్ట ఎరువుల కింద పిల్లి పెసర, జనుము, జీలుగ విత్తనాలను ఇప్పటివరకు రైతులకు అందజేయడం జరిగిందని ప్రస్తుతం వాటి కొరత ఏర్పడినందున రైతులకు నవధాన్యాలను పచ్చిరొట్ట ఎరువులుగా సబ్సిడీపై ఇవ్వడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి జోష్ణరాణి తెలిపారు. బుధవారం మండల పరిషత్ సాధారణ సమావేశం ఎంపీపీ గండ వరపు సుగుణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వివిధ శాఖల అధికారులు మండలంలో ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల విషయాలను తెలియజేయడం జరిగింది. వైద్యాధి కారి మాట్లాడుతూ పుట్టిన బిడ్డలకు ఏడాదిలోపు ఆధార్ కార్డు చేయించు కోవాలని, లేనిపక్షంలో ఆ బిడ్డకు ఇచ్చే పథకాలు కోల్పోయే ప్రమాదం ఉంటుం దని ఆమె తెలిపారు. అలాగే ఇవ్వ పి ఆర్ డి హేమంత్ మాట్లాడుతూ పచ్చ దనం పరిశుభ్రత కింద ఇప్పటికే 7 పంచాయతీలలో షెడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిని ఇప్పటివరకు నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని తక్షణం ఉపయోగంలోకి వచ్చేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే మరో 9 పంచాయితీల్లో ఇప్పటికి స్థల సేకరణ షెడ్ల నిర్మాణానికి చేయడం జరిగిందని వాటిల్లో కూడా షెడ్లను నిర్మించాలని ఆయన కోరారు. ఎంపీడీవో ప్రత్యూష మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు హాజరు కావలసి ఉన్న, కొన్ని శాఖల అధికారులు హాజరు కాకపోవడం విచారకరమని ఆమె సభ్యులకు తెలిపారు. అలాగే సమావేశానికి మండలంలో 17 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా కేవలం కోరంకు సరిపోయే విధంగా మాత్రమే ఎంపీటీ సభ్యులు హాజరు కావడం జరిగింది. మండల పరిషత్ ఉపాధ్యక్షులు పోలిరెడ్డి చిన్నపరెడ్డి పాల్గొన్నారు. కో ఆప్షన్ సభ్యుడు కూడా హాజరు కాలేదు. అలాగే సర్పంచులు కూడా తక్కువగా హాజరయ్యారు. సర్పంచులు మిదురు సునందమ్మ, మునుకూరు జనార్దన్ రెడ్డి, కావలి విజయ్ కుమార్ లు పాల్గొన్నారు. చివరగా ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అందరూ జాతీయ పతాకం చేపట్టి ఫోటోలు దిగారు. అలాగే ప్రతి పంచాయతీలో ఆగస్టు 15న పతాకావిష్కరణ జరిపించాలని ఎంపీడీవో కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాలకృష్ణారెడ్డి, ఎం ఈ ఓ లు మధుసూదన్, హేమ సుందర్, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అరుణాచలం గిరి ప్రదర్శనకు ప్రత్యేక బస్సు

రాపూరు ఆర్టీసీ డిఎం అనిల్ కుమార్ వెల్లడి

విశాలాంధ్ర-రాపూరు: పౌర్ణమి సందర్భంగా ఆరుణాచలం గిరి ప్రదర్శనకు పోవు భక్తులకు సువర్ణ అవకాశం 18 వతేది ఆదివారం రాపూరు,పొద లకూరు మరియు డక్కిలి మండల ప్రజలకు ఏపిఎస్ ఆర్టీసీ రాపూరు డిపో నుండి ఈ నెల 18 వతేది ఉదయం 09.00 గం పొదల కూరు నుండి రాపూరు,డక్కిలి మీదుగా అరుణాచలం వరకు (వయా సిరి పురం గోల్డెన్ టెంపుల్) స్పెషల్ టూర్ ప్యాకేజీ (యుపి, డిఎన్) ద్వారా సూపర్లగ్జరీ బస్సు ను ఏర్పాటు చేశారు. కావున పొదల కూరు, రాపూరు, డక్కిలి ప్రజలు ఏపిఎస్ ఆర్టీసి ఆన్‌లైన్‌లో రాపూరు నుండి ఆరుణాచలం వరకు రాను పోను ఒకరికి టికెట్ ధర రూ.1200లు ఆర్టీసి బస్ సర్వీస్ నెంబర్ 94206లో టికెట్టు అన్ లైన్ ద్వార, ఫోను ద్వార తమ టికెట్స్ రిజర్వేషన్ చేసుకోగలరు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాలకు మా ఫోన్ నెం :77205593111, 738 2886451లను సంప్రదించాలని రాపూరు ఆర్టీసి డిపో మేనేజర్ వై.అనిల్ కుమార్ తెలియజేసారు.

వెనుకబడిన ఉదయగిరి అభివృద్ధికి చేయూత నివ్వండి

విశాలాంధ్ర-ఉదయగిరి :స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఉదయగిరి ప్రాంతం పాలకుల నిరాదరణతో వెనక బాటుకు గురైందని, ఇకనైనా అభివృద్ధి పథంవైపుకు అడుగులు పడేందుకు జిల్లా సీనియర్ నాయకులుగా తోడ్పాటు అందించాలని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డిని ఉదయగిరి జిల్లా ఉద్యమనేతలు కోరారు. నెల్లూరులోని ఆయన క్యాంపు కార్యాలయంలో బుధవారం డాక్టర్ కె.వేణుగోపాల్ ఖాజా ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రంఇచ్చారు. నెల్లూరు ప్రకాశం,కడప జిల్లాల్లోని వెనుకబడిన 21 మెట్ట మండలాలను కలిపి ఉదయగిరి జిల్లాగా చేయాలని కోరారు. దశాబ్దాలుగా సోమశిల హై లెవెల్ కాలువగాని, వెలుగొండ ప్రాజెక్ట్ గాని పూర్తికాలేదన్నారు. త్రాగు సాగు నీరు లేక మెట్టప్రాంత ప్రజలు అనాదిగా ఇక్కట్ల పాలౌతున్నారని ఆయన దృష్టికి తెచ్చారు. విద్య, వైద్య, రవాణా తదితర సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని , వెనుకబడిన ప్రాంతాన్ని జిల్లాచేయడం ద్వారా శీఘ్ర అభివృద్ధి సాధ్యపడుతుందని వారు కోరారు. జిల్లా అవశ్యకత పై సోమిరెడ్డి సానుకూలంగా స్పందించారు. సోమిరెడ్డి వెంట నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఉన్నారు. జిల్లా ఉద్యమ కారులు ఓంకారం శ్రీనివాసరాజు, , దశరథ రాములు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

విశాలాంధ్ర-బిట్రగుంట:

మండలపరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో బుధ వారం మండలంలో జరుగుతున్న తాగునీటికి సంబంధించిన పనులపై గ్రామీణ నీటి సరఫరా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సంబదిత శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమీక్షలో జలజీవన్ మిషన్ పథకం కింద జరుగుతున్న పనులను గురించి, పైలట్ ప్రాజెక్టు కింద నిర్మిస్తున్న వాటర్ ట్యాంకుల గురించి, గ్రామాల్లో నెలకొన్న నీటిసమస్యల గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఈసందర్భంగా డీఈ మాట్లాడుతూ త్వరలోనే అపరిష్కృతంగా పనులన్నిటిని కావలి శాసన సభ్యుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సహకారంతో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో యంపిడిఒ వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి తాగునీటిపథకాన్ని ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని నీటిసరఫరాశాఖ అధికారులను కోరారు.ఈ సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులు మాలేపాటి నాగేశ్వర రావు, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసులు, మండల విస్తరణ అధికారిశ్రీదేవి, అన్నిగ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులుపాల్గొన్నారు.

జెమ్స్ పాఠశాలలో ముందస్తు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరులోని జెమ్స్ పాఠశాలలో ముందుస్తు స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా 150 అడుగుల భారీ జాతీయ త్రివర్ణ పతాకాన్ని రాపూరు పుర వీధుల్లో ఘన ఘన డప్పులతో, జాతీయ నినాదాలతో మారుమోగేలా ఊరేగించినట్లు జెమ్స్ పాఠశాల కరస్పాండెంట్ బులగాకుల మనీంద్ర రెడ్డి తెలియజేసారు.ఈ సందర్భంగా మునీంద్ర రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 15వ తేది గురువారం స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా 14 వ తేది బుధవారం ముందుస్తు స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా 150 అడుగుల భారీ జాతీయ త్రివర్ణ పతాకాన్ని రాపూరులోని పురవీధుల్లో అట్టహాసంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగాఎం ఈ ఓ జిలానీ భాషా మరియు గిలకపాడు సర్పంచ్ కేతా అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారని తెలియజేసారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మునేంద్రరెడ్డి మ రియు చైర్మన్ జనార్ధన్ రెడ్డి మా ట్లాడుతూ ప్రతి ఇంటి మీద జాతీయ జెండాను ఎగురవేసి జాతి ఐక్యతను చాటుతూ మన దేశ స్వా తంత్ర్య యోధులను స్మరించుకోవా లని కోరారు.అలాగే వరుసగా ఇది మూడవసారి ఈ విధంగా జాతీయ జెండాను ఊరేగించడం జరుగుతుం ది మరియు ఇలాగే ఈ జెమ్స్ పాఠ శాల యొక్క సాంప్రదాయాన్ని కొన సాగిస్తామని తెలియజేసారు.

రైతులు పండించే పంటలపై ప్రత్యేక శ్రద్ధ

సబ్ డివిజన్ సహాయకులు అనసూయ స్పష్టీకరణ

విశాలాంధ్ర-ఓలేటివారిపాలెం:ఓలేటివారిపాలెం మండలంలోని శాఖవరం గ్రామంలోని రైతు సేవ కేంద్రంలో కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరు సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డా. జి. ప్రసాద్ బాబు, కందుకూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ సహాయ సంచాల కులు అనసూయ, ఓలెటివారిపాలెం మండల వ్యవసాయ అధికారి హేమంత్ భరత్ కుమార్ ఆద్వర్యంలో వివి పాలెం మండలంలోని శాఖవరం గ్రామ రైతులతో రైతులు పండిస్తున్న వివిధ పంటలలో అవలంబిస్తున్న విధానాలు, లోపాలు, సమస్యలపై నిర్దిష్ట బృంద చర్చలు నిర్వహించారు. వచ్చే సీజన్‌లో కెవికే ద్వారా చేపట్టబోయే ప్రదర్శన క్షేత్రాలకు మినుము, పోగాకు, మిరప, నువ్వుల పంటలలో రైతులను ఎంపిక చేసుకున్నారు. అలాగే మిరపలో శాస్త్రీయ పరంగా నారు పెంపకం, మినుములో నూతన వంగడాలు, పోగాకులో మల్లె నివారనపై రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అధిక దిగుబడి సాధించాడానికి ముందుగా పచ్చిరొట్ట పైర్లను విత్తి పొలంలో కలియాదున్నాలని, అలాగే మినుములో పల్లాకు తెగులు తట్టుకుని అధిక దిగుబడినిచ్చే ఎల్‌బిజీ- 904,884 వంటి నూతన రకాలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. విత్తేముందు ఎకరాకు 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పెట్ మరియు 20 కిలోల యూరియా వేసుకోవాలని తెలిపారు. రైజోబియం, పి.ఎస్.బి., కె.ఎస్.బి. వంటి జీవన ఎరువులను, ట్రైకోడర్మా వీరిడి, సోడోమోనస్ వంటి జీవ శిలీంధ్ర నాశినులను ఎకరాకు ఒక్కొక్కటి 500 మి.లీ. చొప్పున 100 కిలోల పేడ ఎరువులో కలుపుకొని తేమ వున్నపుడు ఆఖరు దుక్కిలో వేసుకోవాలని తెలిపారు. అలాగే కిలో విత్తనానికి 5 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. మందుతో మరియు 3 గ్రాముల కార్బండజిమ్ మందుతో విత్తనశుద్ధి చేసుకొని విత్తుకోవాలని తెలిపారు. అలాగే రసంపీల్చే పురుగుల నివారణకు విత్తిన 20 రోజులకు ఎకరాకు 20 చొప్పున పసుపు, నీలం రంగు జిగురు అట్టలు పొలంకంటే ఒకడుగు ఎత్తులో పెట్టుకోవాలని తెలిపారు. మిరప నారును ప్లాస్టిక్ ట్రేలలో కోకోపిట్ ను వానపాముల ఎరువును, ట్రైకోడర్మా విరిడే కలుపుకొని విత్తుకోవడం ద్వారా నాణ్యమైన నారు తయారవుతుందని తెలిపారు. ఎకరాకు 100 గ్రాముల సంకర రకాల విత్తనం సరిపోతుందని తెలిపారు. కిలో మిరప విత్తనానికి 8 గ్రాముల ఇమిడాక్లోప్రిడ్ 600 మందును, 3 గ్రాముల మాంకోజెబ్ మందును కలుపుకొని విత్తనశుద్ధి చేసుకోవాలని సూచించారు. 1 మీటరు వెడల్పు, 15 సెంటిమీటర్ల ఎత్తు ఉండేటట్లు ఎత్తయిన నారుమడులు చేసుకొని మధ్యలో 30 సెం.మీ. కాలువలు తీయాలి. విత్తనంతో పాటు సెంటు నారుమడికి 80 గ్రా. ఫిప్రోనిల్ గుళికలను వాడినచో రసంపీల్చే పురుగులను నివారించవచ్చు. నారుమొలకెత్తిన 9వ, 15వ రోజు లీటరు నీటికి 3గ్రా కాపర్ ఆక్సి క్లోరైడ్ కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అలాగే నారు నాటే పొలాల్లో జనము లేదా జీలుగ వంటి పచ్చిరొట్ట పైర్లను చల్లికొని పూతదశలో కలియదున్నుకోవడం ద్వారా నేలలో సేంద్రియ కర్బణం పెరిగి మిరపలో అధిక దిగుబడి తీయచ్చని తెలిపారు. కందుకూరు వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ సంచాలకులు డాక్టర్ పి అనసూయ మాట్లాడుతూ రైతులు పంటల్లో కాంప్లెక్స్ ఎరువులు ముఖ్యంగా డి ఏ పి తగ్గించి సూటి ఎరువులైన యూరియా, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ఎరువులు వాడుకోవాలని సూచించారు అలాగే ప్రధాన పంట సాగు చేయబోయే ముందు తప్పనిసరిగా పచ్చ రొట్టె ఎరువులు సాగు చేయాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మినిము పంట సాగులో సేంద్రియ ఎరువులు మరియు తక్కువ పురుగు మందులు వాడి వ్యవసాయ శాఖ వారి సాంకేతిక సలహ ద్వార సాగు చేసే మినుము పంట ను రైతు ఉత్పత్తి ధారల సంఘాల ద్వారా అధిక ధరతో మార్కెటింగ్ చేయబడును అని తెలియజేశారు అలాగే ఖరీఫ్ 2024 సంబంధించి ఈ పంట నమోదు ప్రక్రియ మొదలైనది కావున రైతులందరూ సంబంధిత రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ ఉద్యానవన సహాయకులు సంప్రదించి ఈ పంట నమోదు చేయించుకోవాలని కోరడమైనది.అలాగే శాఖవరం గ్రామంలో విత్తిన పచ్చిరొట్ట ఉలవ పంటను పరిశీలించారు.ఈ కార్యక్రమలో శాస్త్రవేత్తలు డా.నిహారిక, మాయాంక్, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు పి.గౌతమి, రైతులు, రైతు మహిళలు పాల్గొన్నారు

కోర్టులో ఉన్న భూములు నిర్మాణాలు చేయరాదు

విశాలాంధ్ర-ముత్తుకూరు : ఈపూరులో ఉన్న భూములు వివాదాల కారణంగా గత కొన్నేళ్లుగా కోర్టులో ఉన్నాయని, ఆ భూములు నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణం చేయడం ఏమిటని, నిర్మాణాలను తాము అడ్డుకుంటున్నామని ఈపూర్ గ్రామస్తులు తెలిపారు. బుధవారం గత కొన్ని ఏళ్ల గా ఈపురు గ్రామంలో సుమారు 36 ఎకరాలు భూమి గ్రామానికి చెందినది అని గ్రామస్తులు, కాదు తమది అంటూ పలు ప్రాంతాలకు చెందిన మరికొందరు కోర్టును ఆచరించడం జరిగింది. అయితే ఆ భూములు కొందరు కట్టడాలు నిర్మించేందుకు ప్రయత్నం చేయడం జరిగింది. దీంతో గ్రామస్తులు ఈ నిర్మాణాలను ఆపాలని స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని ఆశ్రయించగా ఆయన జిల్లా కలెక్టర్కు అర్జీ ఇవ్వాలని, తదుపరి న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ నిర్ణయం తీసుకుంటారని చెప్పడం జరిగిందని వారు తెలిపారు. అలాగే ఈ ఆయిల్ ట్యాంకర్ల క్లీనింగ్ కొరకు ఇక్కడ నిర్మాణం జరుగుతుందని దానిని ఇక్కడ ఏర్పాటుచేసి దాని డ్రైనేజీ నీటిని పంట కాలువలోకి వదిలే ప్రమాదం ఉందని అందువల్ల ఆ కలుషిత నీరు పంట కాలువల ద్వారా ఆయకట్టు భూములకు చేరడం వల్ల తమ పంట భూములలో పంటలు పండే అవకాశం ఉన్నదని, అలాగే చౌడు భూములుగా మారే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు సమస్యను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

పూడికతీత పనులను పరిశీలించిన మండల పరిషత్ విస్తరణ అధికారి

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంతసాగరం మండలం కొత్తపల్లి, కాకూరువారిపల్లి గ్రామాలలో మురికి కాలువలు పూడికతీత పనులను బుధవారం మండల విస్తరణ అధికారి డి రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువలోని మట్టిని పంచాయతీ సిబ్బందితో తీయించి ట్రాక్టర్ ద్వారా తరలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జునైద్ అహ్మద్, గ్రామ సర్పంచులు, పాల్గొన్నారు.

నవాపేట కాలనీలోని పోలేరమ్మకు ప్రత్యేక పూజలు



విశాలాంధ్ర-రాపూరు:పంచాయతీ పరిధిలోని నవాపేట ఎస్‌సి కాలనిలోని పోలేరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం రాత్రి పోలేరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయ దాతలుగా పోలయ్య కుటుంబ సభ్యులు అమ్మవారికి నైవేధ్యం సమర్పించి భజన కార్య క్రమం నిర్వహించారు. భక్తులు పోలెరమ్మను నేత్రానందంగా దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

జెమ్స్ పాఠశాలలో వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-రాపూరు: స్థానిక జెమ్స్ పాఠశాలలో విద్యార్థులకు స్వాతం త్ర్య దినో త్సవం సందర్భంగా ఆంధ్ర ప్రగతి గ్రా మీణ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యత ను తెలియచేసే విధంగా వ్యాసర చన పోటీలను విద్యార్థులకు నిర్వ హించి అందులో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్ధినీ విద్యార్థులకు బహుమతులు అందచేయడం జరి గింది.ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసు లు, ఫీల్డ్ ఆఫీసర్ ఆంజనేయులు మ రియు జెమ్స్ పాఠశాల కరస్పాండెంట్ మునేంద్రారెడ్డి, చైర్మన్ జనార్ధన్ రెడ్డి,పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా విద్యుత్ దీపాల అలంకరణతో ప్రభుత్వ కార్యాలయాలు



మదనపల్లి ఫైల్స్ కిమించిసర్వేపల్లి ఫైల్స్ : సోమిరెడ్డి ఆరోపణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రభుత్వ భూములను కూడా పట్టాగా చూపి పరిహారం కాజేసిన వైసీపీ ఘనులు అని ఎమ్మెల్యేసోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నాయకత్వంలో నెల్లూరు కలెక్టరేట్ కు పోటెత్తిన బాధితులుసర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ ఓ.ఆనంద్ కు ఆధారాలతోసహాఫిర్యాదు ప్రతి సమస్యను ఓపికగా విని న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన కలెక్టర్ ఆనంద్ రోడ్లు, రైల్వే లైన్ల సంబంధిత భూపరిహారం పంపిణీలో జరిగిన లోపాల పైనా వెల్లువెత్తిన వినతులులి కాకాణి అండ్ బ్యాచ్ దందాతో పేద రైతులు కోల్పోయిన ప్రతి రూపాయిని వడ్డీతో సహా కక్కిస్తామని స్పష్టం చేసిన సోమిరెడ్డి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో సర్వేపల్లిని కాకాణి అండ్ బ్యాచ్ భూకుంభకోణాలకు అడ్డాగా మార్చింది. అక్రమాలు వెలుగులోకి వస్తాయని మొన్న సబ్ కలెక్టర్ కార్యాలయాన్నే తగలబెట్టిన ఘటన మదనపల్లి ఫైల్స్ పేరుతో పాపులర్ అయ్యిందిఅంతకు ముందే సర్వేపల్లికి సంబంధించి కోర్టులో ఫైళ్లను లేపేసిన ఘటన కూడా చాలా ప్రాచూర్యం పొందింది. కోర్టులోని ఫైళ్లే లేపేసిన పెద్దమనుషులకు ఇక ఈ అమాయక గిరిజనులు, పేదల భూములు ఒక లెక్కా శాశ్వత భూహక్కు చట్టాన్ని దుర్వినియోగం చేసి కోట్లాది రూపాయల విలువైన వందల ఎకరాల భూములను కాకాణి అండ్ బ్యాచ్ అన్యాక్రాంతం చేసిందిబినామీ పేర్లతో చేసిన ప్రతి అక్రమ వ్యవహారం వెనుక కాకాణి హస్తం స్పష్టంగా ఉంది. వైసీపీ పాలనలో ఎమ్మెల్యే, మంత్రి సహకారం లేకుండా సర్వేపల్లి నియోజకవర్గంలో ఇంతభారీస్థాయిలో భూఅక్రమాలు జరిగే అవకాశమే లేదు రామదాసుకండ్రిగ పరిధిలో మూడు దశాబ్దాల క్రితం సీజేఎఫ్ఎస్ ద్వారా పేదలకు 122 ఎకరాలు పంపిణీ చేశారు వాటిలో పోర్టు రోడ్డుకు పక్కనే ఉండే అత్యంత విలువైన 57 ఎకరాల భూములను రూ.15 లక్షల చెప్పున హస్తగతం చేసుకున్నారు కేవలం రూ.9 కోట్లు చెల్లించి బినామీ కంపెనీ పేరుతో ఏపీఐఐసీ ద్వారా పొందారు. ఆ ప్రాంతంలో ఎకరా భూమి రూ.కోటికి పైగా పలుకుతోంది. అమాయక రైతులను బెదిరించి రూ.15 లక్షలకే తీసేసుకున్నారు జీకేఎస్ ఇండస్ట్రియల్ అండ్ సప్లై చైన్ మేనేజ్మెంట్ ప్రైవేటు లిమిటెడ్ అనే బినామీ కంపెనీ పేరుతో కాకాణి అల్లుడు ఆ భూములను హస్తగతం చేసుకున్నాడు కాకాణి అల్లుడు ఇచ్చిన రూ.9 కోట్లను ఊరిబిండి ప్రబాకర్ రెడ్డి ఏపీఐఐసీకి చెల్లించారనేది బహిరంగ రహస్యంతోడేరు రెడ్డి కుటుంబ ఫ్యామిలీ అకౌంట్ నుంచే ఊరిబిండి ప్రభాకర్ రెడ్డికి నగదు చేరింది పేద రైతుల గొంతు కోసిన ఈ అక్రమ వ్యవహారంలో ఎవరూ తప్పించుకోలేరు. ప్రతి

రైతుకు న్యాయం జరిగి ఒక్కో కుటుంబం రూ.కోటి విలువైన ఆస్తికి అధిపతులు కావాలని నేను కోరుకుంటున్నాను.సర్వేపల్లి పంచాయతీ లింగంగుంటలో గిరిజనులకు ఇచ్చిన 6.27 ఎకరాలకు సంబంధించిన పట్టాలను సాయం పేరుతో కాకాణి సన్నిహితులు లాగేసుకున్నారు ఇప్పుడు ఆ భూములను ఎకరా రూ.35 లక్షల చొప్పున కంపెనీలకు అమ్మేసుకుని సొమ్ము చేసుకున్నారు.

కాకాణి గోవర్ధన్ రెడ్డికి బినామీ అయిన నాయకుడే ఈ గిరిజనుల గొంతు కోశాడు

పేదలకు ఆ భూమి అయినా దక్కాలి. లేదంటే రూ.35 లక్షలు వడ్డీ సహా ప్రతి గిరిజన కుటుంబానికిచెల్లించాలి మనుబోలు మండలం కొమ్మలపూడిలో చెందులూరు శీనయ్య కుటుంబం కాకాణికి మరో బినామీ చెన్నై- కోల్ కత్తా జాతీయ రహదారికి పక్కనే 20.68 ఎకరాల ప్రభుత్వ భూములను చెందులూరు శీనయ్య కుటుంబం పేరుతో కబ్జా చేసేశారు పొదలకూరు మండలం సూరాయపాళెంలో 36 ఎకరాల మేత పొరంబోకు భూములను నలుగురు పెద్ద రెడ్ల పేరుతో రికార్డుల్లో ఎక్కించారుఈఅక్రమాలన్నింటికి సంబంధించిన ఆధారాలను జిల్లా కలెక్టర్ కు బాధితులు అందించారు అక్రమాలకు పాల్పడిన వారిని బొక్కలో తోయకపోతే మాఫియా మరింత చెలరేగిపోయే ప్రమాదముంది. కాకాణి మాత్రం కరోనా ప్యాలెస్ కట్టుకుని ఏసీల్లో ఉంటాడు. పేదలు సంతోషంగా మూడు పూట్లా అన్నం తినడం కూడా ఆయనకు ఇష్టం లేదు భూ అక్రమాలపై ఇప్పటికే సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేశాంమదనపల్లి ఫైల్స్ కు మించి కుంభకోణం జరిగిందని వివరించాం సమగ్ర విచారణ జరిపి పేదలకు న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు నెల్లూరు ముస్తాబు

దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణ పరిధిలోని వెంకటాద్రి పాలెం గ్రామంలో నవులూరి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు (చినబాబు) తల్లి సుశీలమ్మ ఇటీవల మరణించారు.బుధవారం వారి స్వగృహంలో జరిగిన దశదినకర్మ కార్యక్రమానికి హాజరై సుశీలమ్మ చిత్రపటానికి కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నివాళులర్పించారు.పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రావూరి రామకోటయ్య ఘట్టమనేని సుబ్బారావు, ఘట్టమనేని హరిబాబు మరియు ఇతరులు పాల్గొన్నారు.

సహకార సంఘంలో రైతులకు కేవైసీ తప్పనిసరి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తంగేళ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యులుగా ఉన్న రైతులు తప్పని సరిగా కేవైసీ చేసుకోవాలని సీఈవో పి.చిరంజీవి రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం డీసీసీబీ అనుబంధముగా ఉన్న తంగేళ్లపాలెం పీఏసీఎస్ లో కంప్యూటరైజేషన్ జరుగుతున్నందున తమ వివరాలను వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. సంఘంలో సభ్యత్వం తీసుకుని ఇప్పటివరకు ఏ విధమైన లావాదేవీలు జరుపని సభ్యులు కూడా సంఘములో సభ్యులుగా కొనసాగాలంటే తమ రికార్డులను వెంటనే డిజిటలైజేషన్ చేసుకోవలసి ఉంటుందన్నారు. ఇందుకోసం ఆధార్ కార్డు, పాన్ కార్డ్ జిరాక్సులు రెండు, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ల్యాండ్ పాసు పుస్తకాలు జిరాక్స్, ఫోన్ నెంబర్ తో సంఘం వద్ద సంప్రదించాలని చిరంజీవిరెడ్డి కోరారు.

కళాసృష్టి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారత ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు కళాసృష్టి స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం శ్రీకాళహస్తి పట్టణంలోని కొత్తపేటలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను పలువురు వివరించారు. ఈ కార్యక్రమంలో శుభోదయ కలంకారీ మ్యాక్ సొసైటీ అధ్యక్షురాలు జి.మునిలక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిపూడి దశరథాచారి, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంటు కార్యదర్శి రాజేష్, కళాకారులు పి.చెంగలరాయలు, టి.దొరస్వామి, చంద్ర, మునిరాజా, కే.మహేశ్వరి, జి.గీత, కే.కుమారి, ఏ.మాధవి, కరుపాయి, రాణెమ్మ, భాను, ఆనంద్, మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిరుమల గోకులంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని తిరుమలలోని గోకులం అతిథిభవనం సర్వసన్నద్ధమైనది.గురువారం ఉదయం 7 గంటలకు జాతీయ జెండాను టీటీడీ ఆదనపు ఈవో సిహెచ్ వెంకటయ్య చౌదరి వినీలాకాశంలో ఎగురవేసి గౌరవ వందనం చేయనున్నారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని అందించనున్నారు. ఈ వేడుకలో తిరుమలలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది పాల్గొంటారు.

సూళ్లూరుపేటలో హర్ ఘర్ తిరంగా

విశాలాంధ్ర- సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని హోలీ క్రాస్ సర్కిల్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు నిర్వహించిన హర్ ఘర్ తిరంగా అనే కార్యక్రమంలో భాగంగా సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ, స్వాతంత్రం ఎంతోమంది నాయకుల త్యాగఫలం మనకు వచ్చిందని, 78 సంవత్సరాల స్వతంత్ర భారతావని ఎంత అభివృద్ధి చెందిందని తెలియజేశారు. అదేవిధంగా పిల్లలకు చిన్నప్పటి నుంచే దేశభక్తి మీద అవగాహన కల్పించాలని, హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరి ఇంటి మీద జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. పై కార్యక్రమంలో తిరుమూర్ సుధాకర్ రెడ్డి, ఆకుతోట రమేష్, ఆదినారాయణ రెడ్డి, పచ్చ మాధవ నాయుడు, కిషోర్,చిట్టేట్టి పెరుమాళ్, అలవల శ్రీనివాసులు,లోకేష్ నాయుడు,వాకిచర్ల రమేష్,శ్రీనివాసులు,చీమల దిన్నెరమణయ్య, అలీ,చెన్నం శ్రీనివాసులు వీరితోపాటు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంబియు హైమావతికి డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర-చంద్రగిరి: మోహన్ బాబు యూనివర్శిటీలో గత 27 సంవత్సరాలుగా పనిచేస్తూ ప్రస్తుతం నర్సింగ్ కళాశాలలో పనిచేయుచున్న బి. హైమావతి గ్రంథాలయ శాస్త్రంలో ఇంపాక్ట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ఆన్ రీడింగ్ హాబిట్స్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ ఆన్ యూనివర్శిటీస్ లొకేటెడ్ ఇన్ చిత్తూరు జిల్లా ఏ స్టడీ అనే అంశంలో పరిశోధన చేసినందుకు గాను పి.హెచ్.డి డిగ్రీ ప్రధానం చేసినట్లు భారతీయార్ యూనివర్సిటీ కోయంబత్తూర్ పరీక్షల నియంత్రణ అధికారి తెలియజేశారు. ఈమె తన సిద్ధాంత వ్యాసాన్ని ప్రొఫెసర్ కొంగర సురేంద్ర బాబు యస్.వి. యూనివర్శిటీ ప్రధాన గ్రంథాలయ అధికారి పరివేక్షణలో పరిశోధనను గావించారు. తన పరిశోధన పూర్తి కావడానికి సంపూర్ణ సహాయ సహకారాలను అందించిన యం.బి.యు కులపతి మంచు డాక్టర్ మోహన్ బాబు మరియు ప్రొఛాన్సలర్ మంచు విష్ణు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి పెద్ద పీట

- ముక్కంటి ప్రసాదంలో కోవాకు చోటు
- ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి పెద్దపీట వేస్తామని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పారు. ఇకపై ముక్కంటి ప్రసాదంలో శ్రీకాళహస్తి కోవాకు చోటు కల్పించనున్నామని హామీ ఇచ్చారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో బుధవారం ది కాళహస్తి కో-ఆపరేటివ్ పాల సరఫరా సంఘం లిమిటెడ్స్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... శ్రీకాళహస్తిలో వ్యవసాయం తర్వాత పాడి పరిశ్రమ ద్వారా రైతులు ఉపాధి పొందుతున్నారని తెలిపారు. మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో పాడి రైతులను ఆదుకునేందుకు కో-ఆపరేటివ్ మిల్క్ సొసైటీని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. తాను కూడా పాడి రైతులకు అధిక లాభం వచ్చేలా ప్రోత్సాహకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. పాలకు గిట్టుబాటు ధరను కల్పించడంతోపాటు పాడి రైతులకు రుణ సదుపాయం కూడా కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పాల సొసైటీకి వచ్చే ప్రతి పాల చుక్కను పాలకోవాగా మార్చి అధిక రాబడులు తీసుకొచ్చేలా కార్యాచరణ సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం పాలసొసైటీ ఇస్తున్న లీటర్‌కు రూ. 32ను రూ.42కు పెంచేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి పాల సొసైటీని అనుబంధం చేసి ముక్కంటి తీర్థప్రసాదంలో పాలకోవాను చేరుస్తున్నట్లు తెలిపారు. పాల సొసైటీ అభివృద్ధికి గాను పాడి రైతులకు మూడు ఎకరాల భూమిని కేటాయించి పాల సొసైటీ అభివృద్ధి చెందే విధంగా కార్యాచరణ చేపడతామన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కేంద్ర మంత్రులతో కలిశానని పాడి రైతులకు పాల సొసైటీ అభివృద్ధికి కేంద్రం ఇచ్చే నిధుల గురించి తెలుసుకున్నానని... వాటిని పాల సొసైటీకి పాడి రైతులకు అదే విధంగా కృషి చేస్తున్నానని తెలియజేశారు. ప్రతి ఆరు నెలలకు ఒక పర్యాయం ఇలాంటి సమావేశాలు నిర్వహించి పాడి రైతుల కష్టాలను తెలుసుకొని వాటిని తీర్చే విధంగా కార్యాచరణ చేపడతామని తెలియజేశారు. ప్రతి పాడి రైతు కష్టం తెలుసుకొని అండగా నిలబడతానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో పాల సొసైటీ చైర్మన్ మునగాల మధుసూదన్ రావు, సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలసిన గంగవరం, వి.కోట సిఐలు

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డిని గంగవరం అర్బన్ సీఐ బి. ప్రసాద్ మరియు వీ.కోట సిఐ సోమశేఖర్ రెడ్డిలు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పోలీస్ శాఖ చేపట్టిన బదిలీల్లో భాగంగా అన్నమయ్య జిల్లా నుంచి గంగవరంనకు సీఐగా ప్రసాద్, అదేవిధంగా కర్నూలు జిల్లా నుంచి వీ.కోటకుసోమశేఖర్ రెడ్డిలు సిఐలుగా విచ్చేశారు. దీంతో మొదటిసారిగా ఎమ్మెల్యే కార్యాలయంలో అమరనాథ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.

జాతీయ జెండాను గౌరవిద్దాం

విశాలాంధ్ర-కార్వేటినగరం: జాతీయ జెండాని గౌరవించి ప్రతి ఒక్కరూ దేశ భక్తిని చాటుకుందామని ఎంపీపీ లతబాలాజీ అన్నా రు. మండల కేంద్రంలో పంచాయతీ కార్యాలయం నుంచి బ్రాహ్మణ వీధి, మండఫం వీధి, బాజర్ విధి మీదుగా పోలీస్ స్టేషన్ వరకు గురువారం విద్యార్థులతో పాటు అధికారులు, పాధ్యాయులు కలసి హర్ ఘర్ తిరంగాలో భాగంగా 125 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జాతీయ నాయకుల త్యాగఫలితమే నేటు ఈ స్వాతంత్ర్యదినోత్సవ వేడులని గుర్తు చేశారు. దేశ ఔనత్యాన్ని తెలిపేందుకు ప్రతి ఇంటిపై త్రివర్ణ జెండా ఎగురవేయాలని తెలిపారు. ఈ విషయం ప్రతి భారతీయుడికి తెలియ జేసేందుకు విద్యార్థులతో కలసి గ్రామ వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఇదే స్ఫూర్తితో నేడు పంద్రాగస్టు వేడుకలను ఘనంగా జరుపు కోవాలని సూచించారు. అనంతరం ఇన్చార్జి ఎంపీడీవో లక్ష్మీపతి ఆధ్వర్యంలో ర్యాలీని ప్రారంభించారు. ఈ క్రమంలో భాగంగా జాతీయ నాయకుల వేషదారణలో ఉన్న విద్యార్థులను ఎంపీపీ లతబాలాజీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు విజయకుమార్, మనోజ్కుమార్, సర్పంచ్ ధనంజయవర్మ. ఉపాధ్యాయులు, కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది. విద్యార్థులు పలువురు పాల్గొన్నారు. మండలంలోని డీఎం పురం, ఇందిరా కాలనీలోని పాఠశాలలో కూడా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

'హర్ ఘర్ తిరంగా' జాతీయ భావాన్ని పెంపొందిస్తోంది

విశాలాంధ్ర-కార్వేటినగరం: హర్ ఘర్ తిరంగా తిరంగా ప్రతి పౌరుడిలో దేశ భక్తిని పెంపొందిస్తోందని మండల తహసీల్దార్ భగవతి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ విభాగం అధ్వర్యంలో ఆజాది కాఅమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న తహసీల్దార్ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా ప్రతి పౌరుడిలో దేశభక్తి యొక్క లోతైన భావాన్ని రేకెత్తిస్తుందని, మన జాతీయ జెండా యొక్క ప్రాముఖ్యతపై మరింత అవగాహన పెంపొందించడానికి కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయులురెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మన జాతీయ జెండాను గౌరవించాలని, ప్రతి జాతీయ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ధనంజయరెడ్డి విద్యార్థులచే త్రివర్ణ పతాకాన్ని ఎగురు వేస్తానని, మన స్వాతంత్ర సమర యోధులు, అమర వీరుల స్ఫూర్తిని గౌరవిస్తానని అదే విధంగా భారత దేశ అభివృద్ధికి నన్ను నేను అంకితం చేస్తానని ప్రమాణం చేయించారు. ఈ క్రమంలో భాగంగా విద్యార్థులు త్రివర్ణ పతాకాలతో ర్యాలీ చేపట్టారు. అనంతరం తహసీల్దార్ భగవతిని శాలువలు కప్పి పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలసుబ్రమణ్యం ఆచారి, అధ్యాపకులు డాక్టర్ సుబ్బారావు డాక్టర్ హరిబాబు, ఎస్. కార్తీక్.భార్గవి. వ్యాయామ పాధ్యాయులు జోగి ప్రసాద్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

పిచ్చాటూరులో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర-పిచ్చాటూరు: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీని బుధవారం పిచ్చా టూరు మండల కేంద్రంలో ఎంపీడీవో రాధా రాణి, తాసిల్దారు రమేష్ బాబు, ఎంఈఓ హేమమాలిని ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, స్వాతంత్రం ఎంతోమంది నాయకుల త్యాగఫలం మనకు వచ్చిందని, 78 సంవత్సరాల స్వతంత్ర భారతావని ఎంత అభివృద్ధి చెందిందని తెలియజేశారు. అదేవిధంగా పిల్లలకు చిన్నప్పటి నుంచే దేశభక్తి మీద అవగాహన కల్పించాలని, హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరి ఇంటి మీద జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,వీఆర్వోలు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

జగన్ పాలనలో ఉచిత పుస్తకాల పంపిణీకి మంగళం

సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రరెడ్డి విమర్శ

విశాలాంధ్ర -మనుబోలు: వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో ఉచిత పుస్తకాల పంపిణీకి మంగళం పాడారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన మనుబోలు జూనియర్ కళాశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి పాలనలో జూనియర్ కాలేజీలో పంపిణీ చేసే పుస్తకాలను నిలిపి వేశారని విమర్శించారు. సంక్షేమాన్ని విస్మరించారని తెలిపారు. విద్యా వ్యవస్థలో నారా లోకేష్ బ్రాండ్ పరిపాలన మొదలైందని తెలిపారు. తన చేతుల మీదుగా జూనియర్ కళాశాలకు శంకుస్థాపన చేసి ప్రారంభోత్సవం చేసి ప్రస్తుతం పుస్తకాల పంపిణీకి చేయడం అదృష్టంగా భావిస్తున్నాం అన్నారు. అదేవిధంగా డిగ్రీ కాలేజ్ మంజూరుకు తమ వంతు కృషి చేస్తానని అన్నారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ నారా లోకేష్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంలో దూసుకు వెళ్లడం ఖాయం అన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. అదేవిధంగా జూనియర్ కాలేజీల్లో కూడా మధ్యాహ్న భోజన వసతి కల్పించే విధంగా మంత్రిగారితో చర్చిస్తామని అన్నారు. గత ఐదు సంవత్సరాల జగన్ పాలనలో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా ఉండేదని ప్రస్తుతం చంద్రబాబు పాలనలో ఎలాంటి డ్రగ్స్ కు తావు లేదని అన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధుబాబు ,లెక్చరర్ లతోపాటు టిడిపి మండల అధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి, మస్తాన్ నాయడు, చేరెడ్డి రామిరెడ్డి ,మధు నాయుడు, రాయపాటి కిరణ్ ,వెడిచర్ల వెంకట రమణారెడ్డి, పచ్చిపాల రామిరెడ్డి, చెన్నూరు సుధీర్ రెడ్డి, మహేంద్ర, మలిరెడ్డి, చిట్టిబాబు, దామోదర్ రెడ్డి, సుమన్, బండి కట్టు రవి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాగరం ఎంపీడీవోగా మధుసూదన్ రావు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంత సాగరం మండలం ఎంపీడీవో గా ఆనంగి మధుసూదన్ రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ పరిపాలన అధికారి మస్తాన్, మండల పరిషత్ విస్తరణ అధికారి డి రమేష్, సీనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు, టైపిస్ట్ శశికళాధర్ శర్మ, జూనియర్ అసిస్టెంట్ ప్రశాంతి, పంచాయతీ కార్యదర్శులు మోహన్ కిషోర్, శ్రావణి, మండల కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్లు చంద్రమౌళి శర్మ, జాకీర్, మండల సిబ్బంది ఎంపీడీవో ఆనంగి మధుసూదన్ రావు ను పూలమాలవేసి శాలవాలతో ఘనంగా సన్మానించారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పోలీసు కవాతను పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నిర్వహించే పోలీస్ కవాతుకు రిహార్సల్ నిర్వహించిన పోలీసు బృందాలు,కవాతు నుపరిశీలించిన జిల్లా యస్.పి. జి.కృష్ణకాంత్ పోలీస్ కవాతుని స్వయంగా పరిశీలించి పెరేడ్ బాగుందని కితాబు ఇచ్చారు.ఇదే స్ఫూర్తితో కూడా చేయాలని ఎస్పీ సూచించారు. జెండా వందనానికి విచ్చేసే ముఖ్య అతిథి, అతిథులు గౌరవార్ధం ఇచ్చేవందన సమర్పణ విషయంలో అప్రమత్తంగా ఉండాలి.జెండా వందనంనకు విచ్చేయు ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, స్వాతంత్ర సమరయోధులు,విద్యార్థులు ప్రజలకు సరైన సదుపాయాలు, బందోబస్తు, భద్రతపై పలు సూచనలు. కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లతో భద్రతా పరంగా ఎటువంటి అసౌకర్యం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయంచేసుకుంటూ తగిన భద్రతచర్యలు తీసుకోవాలని ఆదేశాలు.స్వాతంత్రవేడుకలమొదలు కార్యక్రమంనుండి చివరివరకు జరుగు అన్ని అంశాలను పరిశీలించిన యస్.పి .వాహనాల పార్కింగ్ నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బందిలేకుండా చూడాలని ఆదేశించారు. తదుపరి ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ పరిశీలనలో అడిషనల్ యస్.పి. (అడ్మిన్) సౌజన్య, అడిషనల్ యస్.పి.శ్రీనివాస రావు, డీఎస్పీలు శ్రీనివాసరావు,వెంకటేశ్వర రావు, సంకురయ్య, ఆర్ఐలు హరిబాబు, రాజారావు,అంకమరావు,నాగరాజు,ట్రాఫిక్ అధికారులు,సిబ్బందిపాల్గొన్నారు.

బిటిఏ నగర నూతన అధ్యక్షుడిగా పెంచల ప్రసాద్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : బిటిఏ నెల్లూరు నగర శాఖ సబ్ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశమునకు నగరసబ్కమిటీసభ్యులందరూ పాల్గొని కొన్ని తీర్మానాలు ఆమోదించారు. బి టి ఏ నగర సభ్యుడు అయిన కోలా కిరణ్ కుమార్ ని సంఘ వ్యతిరేకకార్యకలాపాలు చేయడం వలన అతనిని సంఘం నుండి తొలగిస్తూ తీర్మానించారు. ఇప్పటివరకు నగర అధ్యక్షుడుగా ఉన్న షేక్ ఖాజా రహమతుల్లాను నెల్లూరు జిల్లా కౌన్సిల్ సభ్యునిగా పంపుతూ తీర్మానించారు.బిటిఏ నెల్లూరు నగర అధ్యక్షునిగా పెంచల ప్రసాద్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పల్లం వేణుగోపాల్ రాష్ట్ర కార్యదర్శులు బి భాస్కర్ అయ్య కే తిరుపతయ్యజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి.శ్రీనివాసులు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మణి సుబ్బు మాస ప్రసాద్ నగర నగర శాఖ గౌరవ అధ్యక్షులు సిహెచ్ సుబ్బరాయుడు సబ్ కమిటీ సభ్యులు తలారి నరసింహం తదితరులు పాల్గొన్నారు . అనంతరం నూతన కమిటీ జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి నగరంలో జరుగుతున్న వర్క్ అడ్జస్ట్మెంట్ విధానాన్ని కార్పొరేషన్ పరిధిలోని ఉపాధ్యాయులు అందర్నీ ఒకే యూనిట్ గా పరిగణించి వర్క్ అడ్జస్ట్మెంట్ను వీలైనంత త్వరగానిర్వహించిపాఠశాలల్లో ఉపాధ్యాయులకొరతను తీర్చివిద్యాభివృద్ధికితోడ్పడాలనిడీఈఓని కోరారు.

భూ సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : భూ సమస్యలు పరిష్కరించాలని ఏపీ బీసీ అడ్వకేట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఇర్ల వెంకటరమణయ్య కోరారు. బుధవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జెసి కార్తీక్ ను అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఇర్ల వెంకటరమణయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జెసి కి వెంకటరమణయ్య పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో దొడ్ల తిరుపతిరావు, రామకృష్ణారెడ్డి బహుజన ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

అక్షరాక్షరం అభ్యుదయం అన్న అయుధంతో.. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం.. అహర్నిషలు కృషి చేస్తున్న విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికకు 72వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

విడవలూరు మండల ప్రజలకు, అధికారులకు, మిత్రులకు,

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

రావిళ్ల మల్లికార్జున
వరిణి సర్పంచ్,
విడవలూరు మం॥,
నెల్లూరుజిల్లా

కుడుముల సుబ్రమణ్యం
జెడ్పీ హైస్కూల్ విద్యాకమిటి
చైర్మన్, విడవలూరు
నెల్లూరుజిల్లా

వుండ్ల రామ్మూర్తి
విఆర్ఓ, నందవరం
మర్రిపాడు మం॥
నెల్లూరుజిల్లా

పొట్టేలు సుకన్య
వరిణి పంచాయతీ కార్యదర్శి,
విడవలూరు మం॥, నెల్లూరుజిల్లా

పి.హెచ్.శ్రీనివాసులు
గాదెలదిన్నె పంచాయతీ కార్యదర్శి
విడవలూరు మం॥, నెల్లూరుజిల్లా

స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ కార్యాలయాలు ముస్తాబు

విశాలాంధ్ర - అనంతసాగరం: ఆగస్టు 15 స్వాతంత్ర వేడుకలకు అనంతసాగరం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు ముస్తాబయ్యాయి. ఈ సందర్భంగా కార్యాలయాల వద్ద రంగు రంగు కాగితాలతో అంటించారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యాలయాల్లో ఘనంగా స్వాతంత్ర వేడుకలు నిర్వహించాలని ఉద్దేశంతో నిధులు కూడా పెంచినది. ప్రతి సచివాలయంలో విద్యుత్ అలంకరణతో ముస్తాబు చేశారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో నెల్లూరు జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

నెల్లూరు రూరల్, కావలి రూరల్, ఆత్మకూరు, ఎ.ఎస్.పేట, కలువాయి,
సైదాపురం, పొదలకూరు, టి.పి.గూడూరు, వెంకటాచలం, ఇందుకూరుపేట,
చేజర్ల, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, సంగం, అల్లూరు, దుత్తలూరు.
వింజమూరు, కొడవలూరు, దగదర్తి

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 8074872332